సెల్‌ఫోన్లు, బైక్ చోరీ కేసుల్లో ఇద్దరు పాత నేరస్తులు అరెస్ట్

14సెల్‌ఫోన్లు, 3 ద్విచక్ర వాహనాలు స్వాధీనం

హిమాయత్‌నగర్, ఏప్రిల్ 27: ద్విచక్ర వాహనాలు, సెల్‌ఫోన్లను తస్కరించి తప్పించుకుని తిరుగుతున్న ఇద్దరు పాత నేరస్తులను నారాయణగూడ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. శనివారం పీఎస్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సుల్తాన్ బజార్ ఏసీపీ శంకర్, ఇన్‌స్పెక్టర్ యు.చంద్రశేఖర్, డీఐ నాగార్జున, డీఎస్సై వెంకటేశ్‌తో కలిసి కేసు వివరాలను వెల్లడించారు. మహబూబ్‌నగర్ జిల్లా, పద్మారం గ్రామానికి చెందిన చాకలి బాల్‌రాజ్(36), మెదక్ జిల్లా, అబ్లాపూర్‌కు చెందిన కురం రాజు(30) ఇద్దరూ గౌలిగూడ ప్రాంతంలో ఉంటున్నారు. కూలి పనులు చేస్తున్న క్రమంలో వీరి మధ్య పరిచయం ఏర్పడటంతో స్నేహితులుగా మారి చోరీలు చేస్తున్నారు. బాల్‌రాజ్ సెల్‌ఫోన్లను, రాజు బైక్‌లను చాకచక్యంగా అపహరించడంలో దిట్ట. పలు కేసుల్లో ఇద్దరు జైలుకువెళ్లారు. బైకులను అపహరించి వెళ్తున్న క్రమంలో పెట్రోల్ అయిపోతే ఆ బైకును అక్కడే వదిలేసి మరో వాహనాన్ని చోరీ చేస్తారు. ఇటీవల నారాయణగూడ పీఎస్ పరిధిలో వరంగల్ జిల్లా, కరీంబాగ్‌కు చెందిన జి.రాము అఫ్జల్‌గంజ్‌లో ఆర్టీసీ బస్సులో నారాయణగూడకు వస్తుండగా అతడి సెల్‌ఫోన్‌ను తస్కరించారు. దీంతో బాధితుడు రాము పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకుని సీసీ ఫుటేజీల ఆధారంగా నిందితుల కోసం గాలించారు. రాంకోఠిలో వాహనాలు తనిఖీలు చేస్తుండగా అనుమానాస్పదంగా సంచరిస్తున్న బాల్‌రాజ్, రాజులను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించగా చేసిన నేరాన్ని ఒప్పుకున్నారు. దొంగిలించిన వస్తువులను అమ్మి వచ్చిన సొమ్ముతో క్రికెట్ బెట్టింగ్‌లు, జల్సాలు చేశారు. వివిధ పోలీస్‌స్టేషన్ల పరిధిలో బాల్‌రాజ్‌పై 18 , రాజుపై 2 కేసులు ఉన్నాయి. వారి వద్ద నుంచి 14 సెల్‌ఫోన్లు, 3 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకొని, రిమాండ్‌కు తరలించినట్లు ఏసీపీ శంకర్ తెలిపారు.

కేసు వివరాలు వెల్లడిస్తున్న మహేశ్వరం జోన్ డీసీపీ సునీతారెడ్డి

బెట్టింగ్ మనీ కోసం హత్య

అప్పులు పెరిగిపోయి.. ఆపై వృద్ధురాలి హత్య

నాదర్‌గుల్ మర్డర్ కేసును ఛేదించిన ఆదిబట్ల పోలీసులు

వివరాలు వెల్లడించిన మహేశ్వరం జోన్ డీసీపీ సునీతారెడ్డి

ఆదిబట్ల, ఏప్రిల్ 27: జల్సాలకు, ఆన్‌లైన్ బెట్టింగులకు అలవాటు పడి వృద్ధురాలిని హత్య చేసి.. ఆమె వద్ద ఉన్న బంగారు గాజులు ఎత్తుకెళ్లాడు. ఆదిబట్ల పోలీసులు మర్డర్ కేసును ఛేదించి నిందితుడిని అరెస్ట్ చేశారు. శనివారం ఆదిబట్ల పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మహేశ్వరం జోన్ డీసీపీ సునీతారెడ్డి కేసు వివరాలు వెల్లడించారు. జీడిమెట్ల, షాపూర్ మండలం, సంజయ్ గాంధీ నగర్‌కు చెందిన రత్న అశోక్‌రెడ్డి వృత్తిరీత్యా కారు డ్రైవర్. నగరంలోని కొంపల్లిలో ఉండే రజనీ అనే మహిళా దగ్గర కారు డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. జల్సాలకు అలువాటు పడి ఆన్‌లైన్ క్రికెట్ బెట్టింగులలో డబ్బులు పెట్టి నష్టపోయాడు. 7 నెలలుగా డబ్బుల కోసం పలు యాప్‌లలో 50 వేలు, 75 వేలు, 25 వేలు, యాక్సిస్ బ్యాంకులో లక్షా 10వేలు లోన్ తీసుకున్నాడు. చిన్న చిన్న అప్పులు చేసి బెట్టింగులలో పెట్టి తీవ్రంగా నష్టపోయాడు. దీంతో ఎలాగైనా సులువుగా డబ్బులు సంపాదించాలని అనుకున్నాడు. తన యజమాని రజనీ తల్లి గడ్డం కళావతి(76) నాదర్‌గుల్‌లో వ్యవసాయ క్షేత్రంలో ఒంటరిగా ఉంటున్నారు. ఆమె దగ్గర బంగారు నగలు ఉండటంతో డ్రైవర్ అశోక్‌రెడ్డి కన్ను ఆ నగల పై పడింది. ఎలాగైనా వాటిని దొంగిలించాలని పథకం వేసుకున్నాడు. ఈ నెల 17న మోటర్ సైకిల్ పై కళావతి ఉండే నివాసానికి వెళ్లాడు. పొలంలో పని చేసే కూలీలు వెళ్లిన తరువాత రాత్రి 9.30 నిమిషాలకు కళావతి ఉండే రూమ్‌లోకి వెళ్లి ముందుగా తన చేతికి ఉన్న బంగారు గాజులు లాక్కోవడానికి ప్రయత్నించాడు. ఆమె మొఖం పై దుప్పటి పెట్టి ఊపిరి ఆడకుండా చేసి హత్య చేశాడు. ఆమె చేతికి ఉన్న బంగారు గాజులు తీసుకొని వెళ్లిపోయాడు. నగరంలోని ప్రగతినగర్‌కు చెందిన మంజులా రెడ్డి గోల్డ్ కంపెనీలో నగలను అమ్మి 3.96లక్షలు తీసుకుని క్రికెట్ బెట్టింగ్‌లో పెట్టి నష్టపోయాడు. మృతురాలి కుమారుడు రాజశేఖర్‌రెడ్డి ఫిర్యాదు మేరకు పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. కళావతి చనిపోక ముందు ఆ ప్రాంతంలో సంచరించిన వ్యక్తుల సీసీ పుటేజీని పోలీసులు పరిశీలించారు. అందులో స్కూటీ పై మృతురాలి వద్దకు వచ్చిన వ్యక్తి ఎవరని పోలీసులు విచారించడంతో మృతురాలి కూతురు వద్ద డ్రైవర్‌గా పనిచేసే అశోక్‌రెడ్డి నిందితుడని గుర్తించి రిమాండ్‌కు తరలించారు. త్వరలోనే బంగారు గాజులను స్వాధీనం చేసుకుంటామని పోలీసులు తెలిపారు. ఈ సమావేశంలో ఇబ్రహీంపట్నం ఏసీపీ రాజు, సీఐ రాఘవేందర్‌రెడ్డి, ఎస్సై రాజు, కృష్ణయ్య పాల్గొన్నారు.

తమ్ముడిని చంపిన అన్న

మెహిదీపట్నం ఏప్రిల్ 27: మద్యానికి బానిసై.. ఇంట్లో గొడవ చేస్తున్న తమ్ముడిని అన్న తన స్నేహితుడితో కలిసి హత్యచేశాడు. ఈ ఘటన ఆసిఫ్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. ఆసిఫ్‌నగర్ ఫీల్‌ఖానా ప్రాంతంలో నివసించే సయిూద్(42), ఫెరోజ్(29) అన్నదమ్ములు. ఫెరోజ్ జులాయిగా తిరుగుతూ మద్యానికి బానిసై నిత్యం ఇంట్లో గొడవ చేస్తున్నాడు. శుక్రవారం రాత్రి ఇంట్లో గొడవపడ్డ ఫెరోజ్ అన్న ఫోన్ తీసుకుని బయటకు వెళ్లాడు. కొద్ది సేపటి తర్వాత ఇంటికి తిరిగి వచ్చాడు. ఫెరోజ్‌ను భవనంపైకి తీసుకెళ్లిన సయిూద్ తన స్నేహితుడు షానవాజ్‌తో కలిసి రాడ్‌తో తలపై మోది హత్య చేసి పారిపోయాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురీకి తరలించారు. నిందితులిద్దరిని అరెస్టు చేశామని ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు తెలిపారు.

50 కిలోల గంజాయి పట్టివేత..

శంషాబాద్ రూరల్, ఏప్రిల్ 27: కారులో తరలిస్తున్న 50 కిలోల గంజాయిని శంషాబాద్ ట్రాఫిక్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. శనివారం ఓఆర్‌ఆర్ సర్వీసు రోడ్డులో చెన్నమ్మ హోటల్ వద్ద డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహిస్తుండగా కారులో వచ్చిన వ్యక్తిని తనిఖీ చేయగా మూడు ప్యాకెట్స్‌లో 50 కిలోల గంజాయి లభించింది. పోలీసులు గంజాయిని స్వాధీనం చేసుకుని నిందితుడిని అరెస్టు చేశారు.

తాళం వేసిన ఇళ్లే టార్గెట్..

ఆదిబట్ల, ఏప్రిల్ 27: తాళం వేసిన ఇళ్లే టార్గెట్ చేసుకొని దొంగతనాలకు పాల్పడుతున్న కరుడు గట్టిన నేరస్తుడిని ఆదిబట్ల పోలీసులు అరెస్ట్ చేశారు. శనివారం ఆదిబట్ల పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మహేశ్వరం జోన్ డీసీపీ సునీతారెడ్డి కేసు వివరాలు వెల్లడించారు. మహబూబ్‌నగర్ జిల్లా, మరకల్ మండల్, జన్నారం గ్రామానికి చెందిన ముద్దంగి భీమేశ్‌కు తల్లి దండ్రులు చనిపోవడంతో చిన్ననాటి నుంచి చెడు వ్యసనాలకు బానిసయ్యాడు. దీంతో హైదరాబాద్‌కు వచ్చి అడ్డమీద కూలి పని చేసుకుని బతికేవాడు. సులువుగా డబ్బులు సంపాదించాలనే ఆలోచనతో 2019 నుంచి దొంగతనాలు చేయడం ప్రారంభించాడు. ఈ క్రమంలో పలు పోలీస్‌స్టేషన్‌ల పరిధిలో 20 దొంగతనాలు చేసి మహబూబ్‌నగర్ జైలుకు వెళ్లి ఈ మధ్యకాలంలో విడుదల అయ్యాడు. తరువాత దొంగతనం చేసిన బైక్‌పై తిరుగుతూ.. ఆదిబట్ల, ఇబ్రహీంపట్నం, హయత్‌నగర్, అబ్దుల్లాపూర్‌మెట్ పోలీస్ స్టేషన్‌ల పరిధిలో రాత్రి తాళం వేసిన ఇళ్లలో దొంగతనాలకు పాల్పడ్డాడు. శనివారం తెల్లవారు జామున బైక్ పై నాగార్జున సాగర్ హైవే పై వెళ్తుండగా మన్నెగూడ వద్ద ఆదిబట్ల పోలీసులు వాహనాలు తనిఖీ చేస్తుండగా తన బైక్‌ను వదిలి పారిపోవడానికి ప్రయత్నించాడు. దీంతో వెంటనే పోలీసులు అతడ్ని పట్టుకుని విచారించగా చేసిన దొంగతనాలు ఒప్పుకున్నాడు. నిందితుడి వద్ద నుంచి దాదాపు 26లక్షల విలువ చేసే 296.16 గ్రాముల బంగారం, 2వేల గ్రాముల వెండి, 58వేల నగదును స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. నిందితుడిపై పీడీ యాక్ట్ నమోదు చేస్తామని పేర్కొన్నారు.

డీసీఎం ఢీకొని మహిళ మృతి

ప్రశాంతి(ఫైల్)

మూసాపేట, ఏప్రిల్ 27 : డీసీఎం ఢీకొని ఓ మహిళ మృతి చెందిన ఘటన కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం చోటుచేసుకుంది. ఇన్‌స్పెక్టర్ కృష్ణమోహన్ కథనం ప్రకారం.. జగద్గిరిగుట్టకు చెందిన ప్రశాంతి(37) కేపీహెచ్‌బీ కాలనీ రోడ్డు నంబర్-1లో రవి హాస్పిటల్‌లో స్టాఫ్‌నర్స్‌గా పనిచేస్తుంది. ఈమెకు ఒక బాబు, పాప ఉన్నారు. శనివారం తన స్కూటీపై జగద్గిరిగుట్ట నుంచి కేపీహెచ్‌బీకాలనీకి వెళ్తుండగా నెగ్జాష్ షోరూమ్ ముందు డీసీఎం (AP 29U2977) అతి వేగంగా వచ్చి వెనక నుంచి స్కూటీని ఢీకొట్టింది. దీంతో ప్రశాంతి రోడ్డుపై పడిపోయింది. తలకు బలమైన గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందింది. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ దవాఖానకు తరలించారు. మృతురాలి తల్లి ఫిర్యాదు మేరకు డీసీఎం డ్రైవర్‌పై కేసు నమోదు చేసి డీసీఎంను పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

యువకుడి దారుణ హత్య

మహ్మద్ అర్బాజ్(ఫైల్)

మైలార్‌దేవ్‌పల్లి, ఏప్రిల్ 27 : ఓ యువకుడు దారుణ హత్యకు గురయ్యాడు. ఈ ఘటన మైలార్‌దేవ్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఇన్‌స్పెక్టర్ పి.మధు కథనం ప్రకారం.. మైలార్‌దేవ్‌పల్లి లక్ష్మిగూడ రాజీవ్‌గృహకల్పలో నివాసం ఉంటున్న మహ్మద్ అర్బాజ్ (25) స్థానికంగా కుటుంబసభ్యులతో కలిసి నివసిస్తున్నాడు. శుక్రవారం రాత్రి నలుగురు స్నేహితులు సల్మాన్, జావిద్, సలీమ్, ఖాజీలతో కలిసి మద్యం సేవించేందుకు వెళ్లారు. మద్యం మత్తులో వీరి మధ్య జరిగిన గొడవ కారణంగా అర్బాజ్‌పై దాడి చేసి హత్య చేశారు. అనంతరం అక్కడ నుంచి పరారయ్యారు. తెల్లవారుజామున స్థానికులు గమనించి మైలార్‌దేవ్‌పల్లి పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని క్లూస్ టీమ్‌ను రప్పించి వివరాలు సేకరించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురీకి తరలించారు. కేసు నమోదు చేసుకొని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

ఇద్దరు చైన్‌స్నాచర్లు అరెస్ట్

సిటీబ్యూరో, ఏప్రిల్ 27 (నమస్తే తెలంగాణ): చైన్ స్నాచింగ్‌లకు పాల్పడుతున్న ఇద్దరు వ్యక్తులను టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్టు చేశారు. ఇబ్రహీంపట్నం మన్నెగూడకు చెందిన గరల ప్రసాద్ అలియాస్ డ్యాన్సర్ ప్రసాద్ వృత్తిరీత్యా డ్యాన్సర్. బాలాపూర్‌లోని మల్లాపూర్‌కు చెందిన వద్యావత్ గణేశ్ వృత్తిరీత్యా ర్యాపిడో డ్రైవర్. ఇరువురు స్నేహితులు. అయితే సులభంగా డబ్బు సంపాదించాలనే దురాశతో ప్రసాద్ చైన్ స్నాచింగ్‌లకు పాల్పడాలని నిర్ణయించుకున్నాడు. ఈ విషయాన్ని గణేశ్‌కు తెలుపడంతో పాటు నిర్మానుష్య ప్రదేశాల్లో సులభంగా చేయవచ్చని సూచించాడు. ఈనెల 16న ఇద్దరు కలిసి ఐఎస్ సదన్‌లోని నిర్మానుష్య ప్రదేశం మీదుగా ఒంటరిగా వెళ్తున్న ఓ మహిళ మెడలోని బంగారు గొలుసును లాక్కొని ద్విచక్రవాహనంపై పారిపోయారు. దీంతో బాధితురాలు కిందపడి గాయపడింది. వెంటనే బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేయగా.. కేసు నమోదు చేసుకున్న పోలీసులు నిందితులిద్దరినీ అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి రూ.2లక్షల విలువ చేసే 9.9 తులాల బంగారు ఆభరణాలు, ద్విచక్ర వాహనం, రెండు సెల్‌ఫోన్‌లను స్వాధీనం చేసుకున్నారు. కేసును ఐఎస్ సదన్ పోలీసులకు అప్పగించారు.

కుటుంబ కలహాలతో వ్యక్తి మృతి

కీసర, ఏప్రిల్ 27: కుటుంబ కలహాలతో ఓ వ్యక్తి మృతిచెందిన ఘటన కీసర పోలీసుస్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. యాదాద్రి జిల్లా బీబీనగర్ మండలం అన్నంపట్ల గ్రామానికి చెందిన పర్వతం మహేశ్ కీసరలోని అత్తగారి ఇంటికి వెళ్తున్నానని చెప్పి చీర్యాల్‌లోని తన బంధువుల వ్యవసాయ పొలంలో శవమై తేలాడు. ఆ మార్గం గుండా వెళుతున్న స్థానికులు గమనించి విషయాన్ని పోలీసులకు చెప్పారు. వెంటనే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని గుర్తించారు. కుటుంబ కలహాలతోనే మహేశ్ మృతిచెంది ఉంటాడని బంధువులు, పోలీసులు భావిస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ దవాఖానకు తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

టాస్క్‌ఫోర్స్ దాడులు

ఇద్దరు గంజాయి వ్యాపారుల అరెస్ట్

సిటీబ్యూరో, ఏప్రిల్ 27 (నమస్తే తెలంగాణ): నగరంలో పలు చోట్ల గంజాయి విక్రయదారులపై టాస్క్‌ఫోర్స్ పోలీసులు, హెచ్‌న్యూ అధికారులు దాడులు జరిపారు. బాలాపూర్‌లోని మల్లాపూర్‌కు చెందిన మహ్మద్ మాజిద్(33)వృత్తి రీత్యా పాన్ మేకర్. ఉపాధి కోసం నగరానికి వలస వచ్చి పాతబస్తీలోని హఫీజ్ బాబానగర్‌లో ఉంటున్నాడు. మాజిద్ కొన్ని రోజులుగా గంజాయి చాక్లెట్లు విక్రయిస్తున్నాడు. సమాచారం అందుకున్న పోలీసులు శనివారం నిందితుడి ద్విచక్రవాహనాన్ని తనిఖీ చేయగా గంజాయి చాక్లెట్లు లభించాయి. దీంతో మాజిద్‌ను అదుపులోకి తీసుకుని విచారించగా ఉత్తర్‌ప్రదేశ్‌కు చెందిన రాజన్‌సింగ్ వద్ద కొరియర్ ద్వారా రూ.8వేలకు 4కిలోల గంజాయి చాక్లెట్లను కొనుగోలు చేసినట్లు వెల్లడించారు. వీటిని ద్విచక్రవాహనం పై తిరుగుతూ ఒక్కో చాక్లెట్‌ను రూ.40 చొప్పున విక్రయిస్తున్నట్లు అంగీకరించాడు. పోలీసులు నిందితుడిని అరెస్టు చేసి, రూ.1.5 లక్షల విలువ చేసే ద్విచక్రవాహనంతో పాటు 800 మత్తు చాక్లెట్లను స్వాధీనం చేసుకున్నారు. కేసును కాంచన్‌బాగ్ పోలీసులకు అప్పగించారు.

మరో కేసులో..

మధురానగర్‌లోని పీజీ రూమ్‌లో నివాసముండే సత్యసాయి(27) గంజాయికి అలవాటు పడ్డాడు. ఈ క్రమంలో తరచూ పాల్వంచకు వెళ్లడంతో అక్కడ గంజాయి విక్రయించే వినోద్ అనే వ్యక్తితో పరిచయం ఏర్పడింది. సత్యసాయి తక్కువ ధరకు గంజాయిని కొనుగోలు చేసి, నగరంలో తెలిసిన వారికి ఎక్కువ ధరకు విక్రయిస్తున్నాడు. సమాచారం అందుకున్న హెచ్‌న్యూ అధికారులు శనివారం అతడు నివాసముంటున్న ఇంటిపై దాడి చేసి, రూ.55వేల విలువ చేసే 2కిలోల గంజాయిని, సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. కేసును మధురానగర్ పోలీసులకు అప్పగించారు.

గుర్తు తెలియని వాహనం ఢీకొని యువకుడు మృతి

దుండిగల్, ఏప్రిల్ 27: ద్విచక్రవాహనంపై వెళ్తున్న యువకుడిని గుర్తు తెలియని వాహనం ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో యువకుడు అక్కడికక్కడే మృతి చెందిన ఘటన సూరారం పోలీస్‌స్టేషన్ పరిధిలో శనివారం చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండలంలోని దొమడుగు గ్రామానికి చెందిన పిత్తాని ఆది(19) ఆటోడ్రైవర్‌గా పని చేస్తూ ఉపాధి పొందుతున్నాడు. ఇటీవల ఆటోను గాజులరామారంలోని ఓ మెకానిక్ షాపులో రిపేర్‌కు ఇచ్చాడు. శనివారం ఉదయం తన పల్సర్‌పై దొమడుగు నుంచి గాజులరామారం మెకానిక్ షాపునకు వెళ్తుండగా.. మార్గ మధ్యలో సూరారం డివిజన్ జ్యోతి మిల్క్ వద్ద వెనక నుంచి వేగంగా దూసుకొచ్చిన గుర్తు తెలియని టిప్పర్ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆదికి తీవ్రగాయాలై తల పగిలి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి మేన మామ సంజీవ్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. మృతుడికి ఏడాదిన్నర క్రితమే వివాహం జరిగింది.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

GOLD FINANCE

★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-328121

PACKERS & MOVERS

★Sri Sai Packers & Movers Local and all over India, Resonable Price. Head Office Nacharam: 27176927, Ameerpet: 9866379391, DSNR: 9666993927, KKP: 9949513929, MP: 9848263927, ECIL: 9666983927. NT-328125

PEST CONTROL

★చెదలు, బొద్దింకలు నివారణ: న్యూ కన్‌స్ట్రక్షన్ ట్రీట్‌మెంట్ 10 సంవత్సరాల గ్యారెంటీ మరియు శానిటైజర్ స్ప్రే కొరకు సంప్ర: 9392468282, 8333030227. NT-327882

★ARG పెస్ట్ కంట్రోల్, సర్వీస్, చెదలు 2BHK 2,000/-, 3BHK 2,500/-, బొద్దింకలు జెల్ 599/- చీమలు, ఎలుకలు, నల్లులు, బల్లులు, న్యూ కన్‌స్ట్రక్షన్ 10 yrs. వారెంటీ. Ph: 9912808736. NT-328116

OLD AGE HOME

★వృద్ధులు & భార్యాభర్తలు A/C & N/C అటాచ్డ్ బాత్‌రూమ్, మేడిపల్లి/ ఉప్పల్, వృద్ధులు, బెడ్ పేషెంట్లు, ECIL, చీర్యాల్ 'X' రోడ్, భోజన వసతి మరియు 24/7 మెడికల్ సర్వీస్. ఫోన్: 7981467036, 9391039990, 9515474083. NT-311886

TOURS & TRAVELS

★29/4, 5/5 రామేశ్వరం, అరుణాచలం 22యా॥ *18/5. 8 జ్యోతి॥, 4 ద్వారకలు, సముద్రంలో శివ లింగాలు. *26/6 కాశి, అయోధ్య 12 రో॥ *7/9 కాశి, నేపాల్, ముక్తినాథ్ *25/1/2025 గిరిజాదేవి, కలకత్తా, గంగాసాగర్, గౌహతి కామాఖ్య. భాస్కరరావు 9848486847. NT-327893

PLOT FOR SALE



★శ్రీశైలం హైవేలో 12 ఎకరాలు DTCP లేఅవుట్ LP No. వచ్చింది మార్కెటింగ్‌కు ఇవ్వబడును. అడ్వాన్స్ రూ॥లు కంపల్సరీ ఉంటుంది. 9177619716. NT-328320

★బీబీనగర్ to అనంతారం, కీసర & ECIL 100 ఫీట్ రోడ్‌కు LRSతో రెసిడెన్షియల్ ప్లాట్లు నియర్ AIIMS & RRR గ॥ కే॥ 4,500/- మాత్రమే. స్పా॥రి॥: 9032677876. NT-320389

★Narapally Opp. Nalla Malla Reddy Eng. College 200 Sq.Yds. East Facing Plot for Sale. Contact: 9247731478 NT-327898

PLOT FOR SALE

★121 గజాలు ప్లాటు 3 లక్షలు, EMI రూ. 10,000/- ప్రతి నెల ఒకరికి ప్లాటు, ఎలక్ట్రిక్ స్కూటర్, గోవా టూర్ ఉచితంగా పొందండి. ఫోన్: 9128245456. NT-97222

HOUSE FOR SALE

★G+1 Independent House 110 Sq.Yds, G+2 BHK, 1st Floor 3 Rental Portion @ Subash Nagar, Jeedmetla, Suchitra. Cont: 6300279640. NT-311894

★పఠాన్ చెరువు దగ్గర ఇంద్రేశంలో 144 చ॥గ॥లో రెడీ టూ ఆక్యుపై, 2BHK ఇండిపెండెంట్, కొత్త ఇల్లు అమ్మకమునకు కలదు (ఖరీదు 92 లక్షలు). 9390024158, 9381562113. NT-328317

★KUNTLOOR, GVR Colony, Beside Central Nursery, N/F, 2 BHK Inde House sale, all amenities. 30 Feet Road. 100 % Vastu. 70 Lakhs Negot : 8688813460 NT-311824

★New Constructed House 3 Floors Pent House for Sale at Road No: 9, 10 Gayatrinagar Colony with Four Double Bed Room Hall & Two Bed Room Hall and Car Parking Contact: 9966260321 & 8919635680, 7013728566 NT-311996

FARM PLOTS FOR SALE

★GBR గ్రూప్ వారి అద్భుతమైన ఆఫర్: కే॥ 6,999/- VIJ హైవే రామోజి ఫిలింసిటీ దగ్గరలో L.B.నగర్ నుండి 28 కి.మీ.లో సైట్ కలదు. గే॥ఆ॥డె॥ విత్ ఫ్రూట్స్ ప్లాంటేషన్ (17 రకాలు). Ph: 9989032598. NT-319748

HOUSE FOR SALE OR RENT

★Independent House for Sale and Rent with All Eminities at Banjara Hills. Contact: 9000755155, 7013188948. NT-327876

REAL ESTATE LAND WANTED

★HMDA/ DTCP Approved Layouts కావలెను. Lands 10 నుండి 50 Acres వరకు. హైదరాబాదు లోపల మార్కెటింగ్ కొరకు మేము తీసుకుంటాము. Immediatly కావలెను. Ph: 8523044468, 7995322122. NT-339485

TO-LET

★3 BHK Spacious Independent House for Rent at Shalivahana Nagar in Dilsukhnagar, besides Sri Vasistha Junior College, Near Metro Station and Near to all Major Junior Colleges, Schools, Coaching Centers etc. Ph: 095151 15737 NT-339493

★For Rent Next to Chikkadpally Metro available 2000 ft i spread on G+2 floors with Terrace access. deal for any. Investor/ enrepreneur 2start back-pack hostel for girls 48 capacity in bunk beds. charging between 3 to 4k per month. 9948350002 NT-328339

COMMERCIAL FOR SALE

★Commercial 1st Floor Abids 3528 Sft. Attached Men/Women Rest rooms. Most Suitable for BPO. Chance Deal. Rs.5,299/ Sft. clr Title. no dedicated parking. 9948350002 NT-328338

FOR SALE

★303 sqyds 3 lakhs, Narayankhed, DTCP 11000/- sqyd Zaheerabad Mumbai highway facing, HMDA Adibatla 15000/-, GP 9000/- per sqyds near Keesara, Independent House Keesara 58 lakhs 2bhk 160 sqyds. Loans available, instalment plots available. Ph: 8639325055 NT-4242

WANTED

★Drivers, Ayahs, Sisters, DMOs, Gynec, Specialists Sreedhar Kidney ivf Polyclinics, Mehidipatnam Gachibowli. Ph: 9000031893, 9059343005, 9848030473 NT-311893

★ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీకి మార్కెటింగ్ చేయుటకు Executives (M) Insurance Agents, రిటైర్డ్ ఎంప్లాయిస్, హౌస్‌వైఫ్స్ Any Business Persons, Students, Agents (పార్ట్ /ఫుల్ టైమ్) కావలెను. Fixed Salaries, Commissions, Incentives & Foreign Trips. Ph: 7355469999 / 8143111155. NT-1215

★ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీ ఉప్పల్ నందు మార్కెటింగ్ చేయుటకు టీమ్ లీడర్స్ / ఎగ్జిక్యూటివ్స్ / టెలికాలర్స్ అర్జెంటుగా కావలెను. మంచి కమీషన్ & ఇన్సెంటివ్స్ కలవు. 7702282121 / 9966411131. NT-328117

★పేరుపొందిన మా సంస్థ శివశక్తి సోప్ వర్క్స్ షాద్‌నగర్, ఉత్పత్తులు బట్టల సబ్బులు మరియు వాషింగ్ పౌడర్ మార్కెటింగ్ చేయడానికి సేల్స్ రిప్రెసెంటేటివ్స్ కావలెను. ముఖ్యంగా FMGC మార్కెటింగ్‌లో అనుభవం గల వారికి ప్రాధాన్యత. ఫోన్: 9440626011. NT-816

★ACCOUNTANTS/ Assistants, Graduates/ CA Articles with Exp in Tally, GST, Income Tax. M/F Salary 10-25k. Murthy & Sastry Narayanaguda Metro Pillar B-1176, Hyd. telikepalli2001@rediffmail.com. Ph: 9396549089 NT-327805

★Wanted Vice Principal, Front Office Coordinator, Computer Operator, Pre primary Teachers, Incharge, Primary Social, English, Science Higher English, Social, Maths, Physics, Biology Teachers for a Reputed School at Tilaknagar. Ph: 7036848586, 8498088747. NT-5866

★స్త్రీ/పు॥లు సెక్యూరిటీ గార్డ్స్, ASO, Qly: 10th-డిగ్రీ 8 గం॥లు జీతం: 25 to 35 వేలు, Ex సర్వీస్‌మెన్ 8 గం॥లు జీతం: 30 వేలు, హౌస్ కీపింగ్ 12 వేలు -15వేలు All ఏరియాస్. ఫోన్: 9010121804. NT-311995

★ఇంట్లో ఉండి భార్యభర్తకు వంట చేయుటకు ఏ బాదర బందిలేని బ్రాహ్మణ స్త్రీ కావలెను. ఆధార్ కార్డుతో రాగలరు. ఫోన్: 9849784590. NT-prasad

WANTED

★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్ 6K. Ph: 9640258899, 9640468899 NT-311840-All

★Wanted Lady Employee to Draft Legal Documents, Property Agreements, and more at Al Dayani Law Firm Contact: 9346010161 NT-327806

వేదమూర్తులు కావలెను

★వివాహము, ఉపనయనము, పుట్టినరోజు, వ్రతములు, కర్మ నిర్వహించుటకు, శైవ, వైష్ణవ, వేదమూర్తులు కావలెను. సంప్రదించండి: 9951868349 NT-311997

అర్జెంటుగా కావలెను

★RTC లో పనిచేయుటకు ITI Motor, Diesel Machanics, Electricians and సెక్యూరిటీ గార్డ్స్ కావలెను (వసతి సౌకర్యం కలదు) Ph: 040-66366664, 9246663777, 9392663777. NT-311994

JOBS

★ప్రముఖ సెక్యూరిటీ కంపెనీ LB నగర్ కొరకు కంప్యూటర్ వచ్చిన ఆఫీసు అసిస్టెంట్ (ఆడ/మగ), అనుభవం కలిగిన ఆపరేషన్స్ మేనేజర్, ఫీల్డ్ ఆఫీసర్స్, అనుభవం కల హౌస్ కీపింగ్ సూపర్ వైజర్స్ కావలెను. మంచి జీతము. సంప్ర: 9493764250. NT-339489

CHANGE OF NAME

★I, Ravi PrakashTantia, Holding Passport No. M3668458 R/o: Flat. No: G-8, Sai Darshan Apartments, Nutan Colony, New Bowenpally, Secunderabad-011, Telangana, have changed my Father's name from Kailash Prasad to Kailash Prasad Tantia vide Affidavit dt.22-04-2024. NT-4208

LOST

★I, GANGU SAVITHRI, W/o BHANUMURTHY GANGU, R/o. Flat No. 601, 2-2-1137/3, Om Sairam Nilayam Apartments, Near Ramalayam Temple, New Nallakunta, Musheerabad, Hyderabad, while I was travelling from Secunderabad to Musheerabad in Auto and and after getting down from Auto, found that missed my bag which has original Documents No. 342/2014, 2502/2014 and 4928/2016, pls contact me of any one finds the above said documents Ph: 9885714100 NT-328130

★I, IKRAM AHMED KHAN S/o Sultan Ahmed Khan, R/o 10-3-69/1/19&20, Humayunnagar, Hyd. lost my Original passport bearing No. A2615357 while taking Xerox near Singadakunta, Rd No.10 Banjara Hills, Hyd on 04/04/2024., if anyone found please Contact: 9030398862 NT-327601

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడ మైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/ డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...

4 లైన్లకు రూ.400/- (5% GST అదనం) ప్రతి అదనపు లైనుకు రూ.75/-

పూర్తి వివరాలకు: 'నమస్తే తెలంగాణ' ప్రధాన కార్యాలయం, #8-2-603, 1/7, 8 & 9, Krishnapuram, Rd. No.10, Banjara Hills, Hyderabad-34. Cell: 9848077857

చిక్కడపల్లి, సికింద్రాబాద్ : 9182777202
మల్కాజిగిరి, E.C.I.L : 9182777125
అమీర్‌పేట్, మెహిదీపట్నం : 9182777126
ఉప్పల్, తార్నాక : 9182777806
L.B.నగర్, వనస్థలిపురం : 9182777209
దిల్‌సుఖ్‌నగర్ : 9182777805
B.N.రెడ్డి నగర్, సంతోష్‌నగర్ : 9182777204
కూకట్‌పల్లి, బాలానగర్ : 9182777205

यूनियन बैंक ऑफ इंडिया — యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (భారత ప్రభుత్వరంగ సంస్థ)

అసెట్ రికవరీ శాఖ
#249/3RT, 1వ అంతస్తు, S.R. నగర్ మెయిన్ రోడ్, హైదరాబాద్ - 500 038.

ఇ-వేలం అమ్మకం ప్రకటన

[సెక్యూరిటీ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002లోని రూల్ 8(6) నిబంధన చూడండి]

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) నిబంధనతో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన.

దిగువ తెలిపిన రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) నుండి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు దిగువ తెలిపిన బకాయిలను రాబట్టుకొనుటకు సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టిన/చార్జ్ చేసిన, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (సెక్యూర్డ్ క్రెడిటార్) అధీకృత అధికారిచే లాంఛనప్రాయ/భౌతిక స్వాధీనం చేసుకోబడిన దిగువ వివరించిన స్థిరాస్తి "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అదే" ప్రాతిపదికన దిగువ తెలిపిన తేదీన విక్రయించబడుతుందని ప్రత్యేకించి రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది. రిజర్వు ధర మరియు బయానా కూడా దిగువ తెలియజేయబడినవి.

1 — **రుణగ్రహీత/తనఖాదారు పేరు మరియు చిరునామా: 1) M/s. రాపర్తి వెంకన్న కాంట్రాక్టర్, ప్రొప్రయిటర్: శ్రీ రాపర్తి వెంకన్న,** ఇం.నెం. 3-9-638, ప్రగతి కాలనీ, సరూర్ నగర్, హైదరాబాద్-500 035. **2) శ్రీ రాపర్తి వెంకన్న,** ఇం.నెం. 3-9-638, ప్రగతి కాలనీ, సరూర్ నగర్, రంగారెడ్డి, హైదరాబాద్-500 035. **3) శ్రీ రాపర్తి వెంకన్న,** ఇం.నెం. 1-1119/14/6, తాళ్లగడ్డ (గ్రా), సూర్యాపేట్-508 213. **హామీదారు/తనఖాదారు: 4) శ్రీమతి రాపర్తి జయశ్రీ,** ఇం.నెం. 3-9-638, ప్రగతి కాలనీ, సరూర్ నగర్, రంగారెడ్డి, హైదరాబాద్-500 035. **5) శ్రీమతి రాపర్తి జయశ్రీ,** ఇం.నెం. 1-1119/14/6, తాళ్లగడ్డ (గ్రా), సూర్యాపేట్-508 213.

విక్రయించబడుతున్న స్థిర సెక్యూర్డ్ ఆస్తి నుండి రాబట్టుకోవాల్సిన సెక్యూర్డ్ రుణం: **31-03-2024 నాటికి రూ. 1,27,17,656.90 పై.** మరియు తదుపరి వడ్డీ, వ్యయాలు & ఖర్చులతోసహా.

విక్రయించబడుతున్న స్థిర సెక్యూర్డ్ ఆస్తుల వివరణ

ఆస్తి నెం. 1: శ్రీ రాపర్తి వెంకన్నకు చెందిన నల్లగొండ జిల్లా, సూర్యాపేట్ వద్దగల 156.65 చ.గజాల భూమిపైగల 880 చ.అడుగుల ప్లింత్ ఏరియా కలిగిన గ్రౌండ్ మరియు మొదటి అంతస్తు కలిగిన ఇం.నెం. 1-1-119/1/14/6 కలిగిన తూర్పు వైపున నివాస ఇల్లుగల ఆస్తి యావత్తూ మరియు **సరిహద్దులు: తూర్పు:** చెరువు కాలువ, **పడమర:** D. జానయ్యకు చెందిన ఇల్లు, ఇం.నెం.1-1-119/1/14/5, **ఉత్తరం:** జక్కల వెంకటేశ్వర్లుకు చెందిన ఆస్తి, **దక్షిణం:** రోడ్.

గమనిక: సైట్ విస్తీర్ణం 146.91 చ.గజాలుగా తీసుకోబడినది (రోడ్ వెడల్పు తరువాత).

రిజర్వు ధర: రూ. 51,00,000/- బయానా: రూ. 5,10,000/- బిడ్ పెంపుదల: రూ. 51,000/-

ఆస్తి నెం. 2: శ్రీ రాపర్తి వెంకన్నకు చెందిన నల్లగొండ జిల్లా, సూర్యాపేట్, JJ నగర్ రెసిడెన్షియల్ ఏరియా వద్దగల 232 చ.గజాల విస్తీర్ణపు భూమిపైగల 1158 చ.అడుగుల ప్లింత్ ఏరియా కలిగిన విస్తీర్ణం, బ్లాక్ నెం. 1, వార్డు నెం. 1 వద్దగల సర్వే నెం. 831లో ఇం.నెం. 1-1-186/10 కలిగిన నివాస ఇల్లు మరియు **సరిహద్దులు: ఉత్తరం:** రాపర్తి జయశ్రీకి చెందిన భూమి, **దక్షిణం:** రాపర్తి జయశ్రీకి చెందిన ఇల్లు, **తూర్పు:** గవ్వ సత్తిరెడ్డికి చెందిన ఇల్లు, **పడమర:** 26 అడుగుల రోడ్.

ఆస్తి నెం. 3: శ్రీమతి రాపర్తి జయశ్రీకి చెందిన నల్లగొండ జిల్లా, సూర్యాపేట్ వద్దగల 217 చ.గజాల విస్తీర్ణం, బ్లాక్ నెం. 1, వార్డు నెం. 1 వద్ద ఇం.నెం. 1-1-186/B కలిగిన నివాస ఇల్లు మరియు **సరిహద్దులు: ఉత్తరం:** గుండేటి శంకర్‌కు చెందిన ఇల్లు, **దక్షిణం:** 100 అడుగుల వెడల్పు జాతీయ రహదారి నెం. 9, **తూర్పు:** K.రామచంద్రయ్యకు చెందిన ఇల్లు, **పడమర:** 22 అడుగుల రోడ్.

గమనిక: ఆస్తి 2 & 3: రెండు ఆస్తుల కొరకు మొత్తం సైట్ విస్తీర్ణం 414.27 చ.గజాలుగా తీసుకోబడినది (అసలు ప్రకారం).

రిజర్వు ధర: రూ. 2,07,00,000/- బయానా: రూ. 20,70,000/- బిడ్ పెంపుదల: రూ. 2,07,000/-

తేది: 19-04-2024 తదుపరి వివరాలకు సంప్రదించండి: 9885333877

2 — **రుణగ్రహీత/తనఖాదారు పేరు మరియు చిరునామా: 1. M/s స్వాతి స్టీల్ ట్రేడర్స్,** ప్రాతినిధ్యం వహిస్తున్న దాని ప్రొపైటర్ **శ్రీ ఆలపాటి బ్రహమయ్య,** 12-6-23/6/4/2, ఫ్లాట్ నం. 102, సాయి శక్తి భవన్, శివశక్తి నగర్, కూకట్‌పల్లి ''వై'' జంక్షన్, కూకట్‌పల్లి, హైదరాబాద్ - 500072. **మరియు M/s స్వాతి స్టీల్ ట్రేడర్స్,** ప్రాతినిధ్యం వహిస్తున్న దాని ప్రొపైటర్ **శ్రీ ఆలపాటి బ్రహమయ్య,** ఇం.నం. 5-5-81/13/1, సాయిబాబా కాలనీ, కూకట్‌పల్లి, రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్ - 500072. **M/s స్వాతి స్టీల్ ట్రేడర్స్,** ప్రాతినిధ్యం వహిస్తున్న దాని ప్రొపైటర్ శ్రీ ఆలపాటి బ్రహమయ్య, ప్లాట్ నం.4, శక్తిపురం, ఇండస్ట్రియల్ ఎస్టేట్, ప్రశాంతి నగర్, హైదరాబాద్ - 500072. **శ్రీ ఆలపాటి బ్రహమయ్య తండ్రి రాఘవయ్య,** # 12-6-36/4/5, ఫ్లాట్ నం. 13-1, కూకట్‌పల్లి, హైదరాబాద్-500072. **శ్రీ ఆలపాటి బ్రహమయ్య తండ్రి రాఘవయ్య,** 12-6-26/6/4/2, శివశక్తి నగర్, బాలానగర్, మూసాపేట, రంగారెడ్డి- 500018. **2. శ్రీమతి ఆలపాటి ఉషారాణి భర్త శ్రీ ఆలపాటి బ్రహమయ్య,** 12-6-23/6/4/2, ఫ్లాట్ నం. 102, సాయిశక్తి భవన్, శివశక్తి నగర్, కూకట్‌పల్లి ''వై'' జంక్షన్, కూకట్‌పల్లి, హైదరాబాద్-500072. **మరియు శ్రీ ఆలపాటి ఉషారాణి భర్త శ్రీ ఆలపాటి బ్రహమయ్య,** # 12-6-36/4/5, ఫ్లాట్ నం. 13-1, కూకట్‌పల్లి, హైదరాబాద్-500072.

విక్రయించబడుతున్న స్థిర సెక్యూర్డ్ ఆస్తి నుండి రాబట్టుకోవాల్సిన సెక్యూర్డ్ రుణం: **31.03.2024 నాటికి రూ. 1,43,89,113.17** మరియు తదుపరి వడ్డీ, వ్యయాలు & ఖర్చులతో సహా.

విక్రయించబడుతున్న స్థిర సెక్యూర్డ్ ఆస్తుల వివరణ

ఆలపాటి బ్రహ్మయ్యకు చెందిన, గ్రామం మరియు గ్రామ పంచాయతీ డబీల్‌పూర్/డబీర్‌పూర్, మండలం మరియు సబ్-జిల్లా మేడ్చల్, జిల్లా మరియు రిజిస్ట్రేషన్ జిల్లా రంగారెడ్డి జిల్లా, టి.ఎస్ వద్దగల ఫేజ్3 ''మహాలక్ష్మీ రెసిడెన్సీ'' (రెసిడెన్షియల్ లే ఔట్ ఏర్పాటు చేయుటకు అప్రూవ్డ్ ఫైనల్ లే ఔట్ లెటర్ నం. 5593/MP2/PLG/HMDA/2009 తేది: 14.08.2013, LP No.1/MP2/PLG/HMDA/2010, తేది: 05.01.2010 గల దాని ప్రకారం HUDA ద్వారా ఆమోదించబడి, మహాలక్ష్మీ రియల్ ఎస్టేట్స్ ద్వారా అభివృద్ధి చేయబడింది)గా పిలువబడే లేఔట్‌లోని సర్వే నం. 71/భాగంలో 340.0 చ.గజాలు లేదా 284.24 చ.మీటర్ల విస్తీర్ణపు నం. 76 గల ఖాళీ ప్లాట్ యావత్తు మరియు **సరిహద్దులు:** ఉత్తరం: ప్లాట్ నం. 74 & 75, దక్షిణం: ఓపెన్ ఏరియా, తూర్పు: పొరుగువారి భూమి, పశ్చిమం: 30అ. వెడల్పు రోడ్.

సేల్ డీడ్ నం. 5108/2015 తేది: 19.09.2015 SRO మేడ్చల్ వద్ద నమోదు చేయబడినది.

గూగల్ కోఆర్డినేటర్ : 17.678157, 78.471698

రిజర్వు ధర: రూ. 31,50,000/- బయానా: రూ. 3,15,000/- బిడ్ పెంపుదల: రూ. 32,000/-

తేది: 25-04-2024 తదుపరి వివరాలకు సంప్రదించండి: 7044147702

ఇ-వేలం తేది మరియు సమయం: 14.05.2024న మ॥ 12.00 గం. నుండి సా॥ 5.00 గం. మధ్య (10 నిమిషాల అపరిమిత ఆటో ఎక్స్‌టెన్షన్స్‌తో) ఇ-వేలం వెబ్‌సైట్: www.mstcecommerce.com

బయానా మొత్తం దాఖలు కొరకు ఆఖరి తేది: వేలం సమయం వరకు

పై ఆస్తుల తనిఖీ తేది & సమయం: 04.05.2024న మ॥ 1.00 గం. మరియు సా॥ 5.00 గం. మధ్య

అమ్మకం సవివరమైన నియమ నిబంధనల కొరకు **https:"www.unionbankofindia.co.in", https:"www.mstcecommerce.com/auctionhome/ibapi/index.jsp"**లో ఏర్పాటు చేయబడిన లింక్ చూడగలరు. రిజిస్ట్రేషన్, లాగిన్ మరియు బిడ్డింగ్ నియమాలు కొరకు దర్శించండి: **https:" www.mstcecommerce.com/auctionhome/ibapi/index.jsp".** ఆసక్తిగల బిడ్డరు **అధీకృత అధికారులు** 249/3RT, 1వ అంతస్తు, మెయిన్ రోడ్, SR నగర్, హైదరాబాద్ - 500 038, తెలంగాణ వారిని సంప్రదించవచ్చును. **మొబైల్ నెం: 9391315006, 9848909364.**

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్8(6)/ రూల్ 9(1) క్రింద చట్టబద్ద 15 రోజుల అమ్మకం ప్రకటన

పైన తెలిపిన తేదీన ఇ-వేలం అమ్మకం నిర్వహించుట గురించి సదరు రుణం యొక్క రుణగ్రహీత/లు మరియు హామీదారు/లకు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)/రూల్ 9(1) క్రింద నోటీసుగా కూడా దీనిని పరిగణించవలెను.

ప్రదేశం: హైదరాబాద్

అధీకృత అధికారి,
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అసెట్ రికవరీ శాఖ.